www.aksharadarbar.com
గురువారం 23, మే 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :94 | సంపుటి :02 | పేజీలు : 05 | వెల : 05

ఛత్తీస్ ఘడ్‌లో భారీ ఎన్ కౌంటర్

ఏడుగురు మావోల మృతి

ఛత్తీస్ ఘడ్ లో వరుస ఎన్ కౌంటర్ల పరంపర కొనసాగుతున్నది. తాజాగా ఛత్తీస్ గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలో గురువారం భారీ ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన కాల్పుల్లో ఏడుగురు మావోలు మృతి చెందారు. ఐటీబీపీ, ఎస్టీఎఫ్, డీఆర్జీ, బస్తర్ బెటాలియన్ బలగాలు.. నారాయణపూర్, బీజాపూర్, దంతేవాడ జిల్లాల స్థానిక పోలీసులతో కలిసి జాయింట్ ఆపరేషన్ నిర్వహించి నక్సలైట్ల స్థావరంపై దాడి చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

—అక్షర దర్బార్, నారాయణపూర్

'ప్రైవేటు' వసూళ్లపై విచారణ

- నివేదిక రూపొందించిన నిఘా విభాగం
- నేడో రేపో ఎస్పీకి అందజేసేందుకు రెడీ
- శాఖా పరమైన చర్యలకు అవకాశం
- వెలుగులోకి వచ్చిన పలు అక్రమ దందాలు

అక్షర దర్బార్ ఎఫెక్ట్

మహబూబాబాద్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ప్రైవేటు డ్రైవర్లు పనిచేస్తుండటం, తమ స్వప్రయోజనాల కోసం వీరిని కొందరు అధికారులు ప్రోత్సహిస్తుండటంపై పోలీసు శాఖలోని నిఘా విభాగం అధికారులు కొద్ది రోజుల నుంచి సమగ్ర విచారణ జరిపినట్లు తెలిసింది. ఏ పోలీసు స్టేషన్ లో ప్రైవేటు డ్రైవర్ ఉన్నాడు, సదరు డ్రైవర్ ఎప్పటినుంచి పోలీసు స్టేషన్ వాహనం నడుపుతున్నాడు, డ్రైవింగ్ తో పాటు ఇంకేమి పని చేస్తున్నాడనే వివరాలను సేకరించినట్లు సమాచారం.

– అక్షర దర్బార్, నిఘా విభాగం

05

MAHBUBABAD

ప్రైవేటు వసూళ్లు

- కొన్ని పోలీస్ స్టేషన్లలో ప్రైవేటు వ్యవస్థకు ప్రోత్సాహం
- ప్రైవేటు డ్రైవర్ల చేతికి పోలీస్ శాఖ వాహనాలు
- అక్రమార్జనలో మీడియేటర్లుగా ప్రైవేటు డ్రైవర్లు
- వీరి ద్వారే మాఫియాల నుంచి ముడుపుల వసూలు
- స్వప్రయోజనాల కోసం కొందరు సహకారం
- మానుకోట జిల్లాలో దర్జాగా సాగుతున్న దందా

03

శాఖలో కొందరు అధికారులు కాసుల సేకరణే కర్తవ్యంగా వ్యవహరిస్తున్నారు. అక్రమార్జన కోసం అందినకాడికి దండుకునేందుకు అడ్డదారుల్లో పయనిస్తున్నారు. ఈ క్రమంలో తాము విధులు నిర్వహిస్తున్న పోలీసు స్టేషన్ లో ప్రైవేటు వ్యవస్థను ప్రోత్సహిస్తున్నారు. పోలీస్ శాఖ తమకు కేటాయించిన వాహనాలను ప్రైవేటు డ్రైవర్లకు అప్పగిస్తున్నారు. ముడుపుల వసూళ్ల కోసం సదరు ప్రైవేటు డ్రైవర్లను మీడియేటర్లుగా వినియోగిస్తున్నారు. దీంతో ప్రైవేట్ డ్రైవర్లు అధికారి చెప్పినట్లు మాఫియాల నుంచి ఆమ్యామ్యాలను వసూలు చేస్తున్నారు. పీడీఎస్ రైస్, బెల్లం వ్యాపారులు, ఇసుకాసురుల నుంచి ఫిక్స్ డ్ అమౌంట్ వసూళ్ల బాధ్యతలు సక్సెస్ గా నిర్వహిస్తున్నారు. ఇల్లీగల్ బిజినెస్ కు కేరాఫ్ గా మారిన మహబూబాబాద్ జిల్లాలోని వివిధ శాఖల పరిధిలో దర్జాగా ఈ దందా కొనసాగుతోంది.

– అక్షర దర్బార్, నిఘా విభాగం

15 May 2024 - Page 1
https://www.aksharadarbar.com/epaper/clip/1428

అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు

- బరితెగిస్తున్న కబ్జాదారులు
- రెవెన్యూ అధికారుల చర్యలేవి...?
- తాయిళాలకే పరితమవుతున్న యంత్రాంగం?
- ఉన్నతాధికారులు స్పందించకపోతే అసైన్డ్ భూములు అన్యాక్రాంతం...??

04

అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలకు కేసముద్రం మండల కేంద్రం అడ్డాగా మారింది. రెవెన్యూ, గ్రామపంచాయతీ అధికారుల కనుసన్నల్లోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయంటూ ఆరోపణలు జోరుగానే వినిపిస్తున్నాయి. రెవెన్యూ అధికారుల అండదండలతో కొందరు వ్యక్తులు ప్రభుత్వ అసైన్డ్ భూములను తక్కువ ధరలకు కొనుగోలు చేసి ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ అక్రమార్కులు ఆ స్థలంలో యథేచ్ఛగా ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకున్నా వందల సంఖ్యలో ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. పేదలకు పంచిపెట్టిన అసైన్డ్ భూముల్లో అక్రమార్కులు చొరపడి అసైన్డ్ భూమిని మింగేస్తున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు మామూళ్లకు అలవాటుపడుతూ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అసైన్డ్ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

— అక్షర దర్బార్/ కేసముద్రం

స్త్రీనిధిలో రిటైర్డ్ పెత్తనం..

- వేధింపులు భరించలేక కొలువులు వదులుకున్నారు
- బోర్డు ఆదేశాలు బేఖాతర్..!
- మానవ హక్కుల, లేబర్ కమిషన్ ను ఆశ్రయించిన బాధితులు
- విచారణకు ఆదేశించిన మంత్రి సీతక్క
- స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్యను ప్రక్షాళన చేయాలని డిమాండ్

02

తెలంగాణ స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్యను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఏళ్ల తరబడి రిటైర్డ్ ఉద్యోగులు తిష్టవేసి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. వారు చెప్పిందే జరగాలని హుకూం జారీ చేస్తున్నారు. వీరి వేధింపులు భరించలేక కొందరు తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారంటే అతిశయోక్తి కాదు. మరికొందరు బాధితులు మానవ హక్కుల, లేబర్ కమిషన్ ను ఆశ్రయించారు. ప్రజావాణిలో పలుమార్లు సమాఖ్య తీరుపై ఫిర్యాదులు చేశారు. అవినీతి ఆరోపణలపై మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన మంత్రి విచారణకు ఆదేశించారు. స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డి (రిటైర్డ్)ను పక్కకు తప్పించి ఆయనపై విజిలెన్స్ విచారణ జరపాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. మేనేజింగ్ డైరక్టర్ గా ఐఏఎస్ అధికారిని నియమించి స్త్రీనిధి సమాఖ్యను ప్రక్షాళన చేయాలని కోరుతున్నారు.

—అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

ప్రకృతి వైపరీత్యంతోనే కరెంట్ నిలిచింది..

ఎక్విప్ మెంట్లకు చెదలు పడుతున్నాయి..

ఎంజీఎంలో రెండు గంటలు పర్యటించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

05

ఎంజీఎం ఆసుపత్రికి వచ్చిన ఎక్విప్ మెంట్లకు చెదలు పడుతున్నాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యం కారణంగానే రెండు రోజుల క్రితం కరెంట్ సరఫరా నిలిచిపోయిందని ఆయన స్పష్టం చేశారు.

రిటైర్డ్ ఉద్యోగుల పెత్తనం..!

- వేధింపులు భరించలేక కొలువులు వదులుకున్నారు
- బోర్డు ఆదేశాలు బేఖాతర్..!
- మానవ హక్కుల, లేబర్ కమిషన్ ను ఆశ్రయించిన బాధితులు
- విచారణకు ఆదేశించిన మంత్రి సీతక్క
- స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్యను ప్రక్షాళన చేయాలని డిమాండ్

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధిః తెలంగాణ స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్యను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఏళ్ల తరబడి రిటైర్డ్ ఉద్యోగులు తిష్టవేసి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. వారు చెప్పిందే జరగాలని హుకుం జారీ చేస్తున్నారు. వీరి వేధింపులు భరించలేక కొందరు తమ ఉద్యోగాలకు రాజీనామా చేసారంటే అతిశయోక్తి కాదు. మరికొందరు బాధితులు మానవ హక్కుల, లేబర్ కమిషన్ ను ఆశ్రయించారు. ప్రజావాణిలో పలుమార్లు సమాఖ్య తీరుపై ఫిర్యాదులు చేశారు. అవినీతి ఆరోపణలపై మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన మంత్రి విచారణకు ఆదేశించారు. స్త్రీనిధి మేనేజింగ్ డైరక్టర్ విద్యాసాగర్ రెడ్డి (రిటైర్డ్)ను పక్కకు తప్పించి ఆయనపై విజిలెన్స్ విచారణ జరపాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. మేనేజింగ్ డైరక్టర్ గా ఐఏఎస్ అధికారిని నియమించి స్త్రీనిధి సమాఖ్యను ప్రక్షాళన చేయాలని కోరుతున్నారు.

తిష్టవేసిన అధికారులు

తెలంగాణ స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్ లో రిటైర్డ్ ఉద్యోగుల పెత్తనం అంత ఇంతా కాదు. సీఎస్ఆర్ నిధుల మళ్లింపు, ఇతర అభియోగాల నేపథ్యంలో స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్ పై మంత్రి సీతక్క జనవరి నెలలో సమీక్ష నిర్వహించారు. స్త్రీ నిధిలో అవినీతి ఆరోపణలపై మంత్రి విచారణకు ఆదేశించారు. ప్రస్తుతం ఆ సమాఖ్యకు మేనేజింగ్ డైరెక్టర్ గా విశ్రాంత నాబార్డ్ అధికారి జి.విద్యాసాగర్ రెడ్డి గత 13 సంవత్సరాలుగా కొనసాగుతున్నారు. ఈయనతో పాటు ఉన్నత స్థాయిలో డి.జి.యం పోస్టుల్లో రిటైర్డ్ ఉద్యోగులు బి.విద్య సాగర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, వెంకట్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, రాజరావ్, రవికుమార్, ఎర్రమల్ల రమేష్ కొనసాగుతున్నారు. సంవత్సరాల తరబడి సంస్థలో పాతుకు పోయారు. రిటైర్డ్ ఉద్యోగులు ఏళ్లకు ఏళ్లు కొనసాగుతుండటం ద్వారా సంస్థలోని సీనియర్ ఉద్యోగులకు ప్రమోషన్లు రావడం లేదు. వీరి వేధింపుల వల్ల సుమారుగా 400 మంది ఉద్యోగులు పలు దఫాలుగా రాజీనామా చేసినట్లు సిబ్బందే చెపుతున్నారు. ఇదే విషయమై పలుమార్లు మంత్రులకు, ముఖ్యమంత్రి ప్రజావాణిలో వరుసగా పిర్యాదులు చేశారు. అయినా వీరిలో ఎలాంటి మార్పు లేకపోవడం గమనార్హం.

బోర్డు ఆదేశాలు బేఖాతర్...!

ఉద్యోగులు తమ హక్కుల గురించి ప్రశ్నించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగులను టార్గెట్ చేశారు. ప్రశ్నించిన ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వకపోవడం, అక్రమ బదిలీలు చేపట్టిన ఉదంతాలు లేకపోలేదు. గళం విప్పిన వారి ఫోన్లు, ట్యాపింగ్, జీపీఎస్ ట్రాకింగ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. వేధింపులు భరించలేక 6 గురు బాధిత ఉద్యోగులు జాతీయ, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మానవ హక్కుల కమిషన్, లేబర్ కమిషన్ ను ఆశ్రయించారు. బాధితులు స్త్రీ నిధి బోర్డుకు అప్పీల్ చేసుకోగా బోర్డు సభ్యులు సానుకూలంగా స్పందిస్తూ స్త్రీ నిధి కి చాలా సంవత్సరాల నుండి సేవా చేస్తున్నారు కాబట్టి తొలగించడం కాకుండా మైనర్ పెనాలిటిని విధించి విధుల్లోకి తీసుకోవాలనే తీర్మానం చేయాలని ఆదేశాలు ఇవ్వగా స్త్రీ నిధి యం.డి విద్యాసాగర్ రెడ్డి ఆ ఆదేశాలను భేఖాతర్ చేశారు. ప్రిన్సిపల్ సెక్రటరి మీటింగ్ కు రాలేదనే సాకుతో బోర్డు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకుండా దాటవేశారు. తదుపరి సమావేశంలో 15 మంది డైరెక్టర్లు సానుకూలంగా స్పందించగా ప్రిన్సిపల్ సెక్రెటరి అంగీకరించలేదని అప్పీల్ ను రిజక్ట్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగులను టార్గెట్ చేస్తున్న విషయాన్ని మంత్రి సీతక్క దృష్టికి సంస్థ ఉద్యోగులు, ఎస్సీ ఎస్టీ, బీసీ కుల సంఘాల బాధ్యులు తీసుకెళ్లారు. ఈ క్రమములో ప్రభుత్వం అన్ని శాఖలలో, బోర్డులు, కార్పొరేషన్లలో పాతుకు పోయిన విశ్రాంత అధికారుల వివరాలు సేకరించి తొలగించేందుకు రంగం సిద్ధం చేసిందని తెలిసింది. మంత్రి స్పందిస్తూ స్త్రీ నిధిలోని రిటైర్డ్ ఉద్యోగుల తొలగింపు అనేది ప్రభుత్వం దృష్టిలో ఉంది కానీ ఎలక్షన్ కోడ్ కారణముగా నిర్ణయం తీసుకోలేక పోయినట్లు మంత్రి ఉద్యోగులకు సమాధానం ఇచ్చారు. కోడ్ ముగిసిన వెంటనే చర్యలు ఉంటాయని మంత్రి హామీ ఇచ్చినట్లు ఉద్యోగులు పేర్కొన్నారు.

స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ జి.విద్య సాగర్ రెడ్డి తొలగింపు అనివార్యంగా కనిపిస్తోంది. కేవలం మేనేజింగ్ డైరెక్టర్ గా తొలగించడమే కాకుండా ఆయన పనిచేసిన పీరియడ్లో జరిగిన స్త్రీనిధి లావాదేవీలను, సీఎస్ఆర్ నిధుల మళ్లింపు, ఐబీ ఫండ్, నైబర్ హుడ్ సెంటర్లు, వి.ఎల్.ఇ కమిషన్, పాలకుర్తి టైలరింగ్ శిక్షణ కార్యక్రమాలలో జరిగిన ఖర్చులు, జనరల్ బాడీ సమావేశం ఖర్చులు, కంప్యూటర్, లాప్ టాప్, ప్రింటర్, ట్యాబ్లెట్ పిసిల కొనుగోలుపై విజిలెన్స్ విచారణ జరపించి చర్యలు తీసుకోవాలని గిరిజన, ప్రజా సంఘాల నేతలు ముక్త కంఠంతో కోరుతున్నారు.

కొనసాగేందుకు జోరుగా పైరవీలు...!

స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ జి.విద్య సాగర్ రెడ్డి తమ్ముడు చంద్రశేఖర్ రెడ్డి సీఎంఓ కార్యాలయంలో కీలక స్థానంలో ఉన్నారు. ఆయన ద్వారా లాబీయింగ్ చేస్తూ తన పదవిని కొనసాగించే విధంగా ప్రయత్నాలు ముమ్మరం చేసారని సమాచారం. నిర్మల్ జిల్లాకు చెందిన సీనియర్ మాజీ మంత్రి ద్వారా, ప్రముఖ బీజేపీ నాయకుడితో కూడా జోరుగా పైరవీ చేస్తున్నట్లు తెలిసింది. మేనేజింగ్ డైరెక్టర్ పదవిని కాపాడుకోవడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయనను కొనసాగించకుండా ఐఏఎస్ అధికారికి మేనేజింగ్ డైరెక్టర్ బాధ్యతలు అప్పగించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఏడుగురు రిటైర్డ్ డి.జి.యం లను తొలగించి శాఖాపరంగా పెండింగ్ పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఖాళీగా ఉన్న జి.యం పోస్టుకు సహకార శాఖలోని సీనియర్ జాయింట్ రిజిస్ట్రార్ స్థాయి వ్యక్తికి నియమించాలని గిరిజన, ప్రజా సంఘాల నేతలు ప్రభుత్వాన్ని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదే..

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా హెచ్చరించారు.. గురువారం కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్ డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో నకిలీ విత్తనాల నియంత్రణ చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ.. డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, రైతులకు నష్టం కలిగిస్తే సహించబోమని హెచ్చరించారు. నకిలీ విత్తనాలను అరికట్టడం కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. వ్యాపారులు రైతుల అవసరాలను ఆసరాగా చేసుకొని కృత్రిమంగా విత్తనాల కొరత సృష్టిస్తే లైసెన్సులను రద్దు చేయడంతో పాటు, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

దళారుల మాటలు నమ్మొద్దు : ఎస్పీ

రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవొద్దని ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు. గతంలో జిల్లాలో 6 కేసులు నమోదు చేశామని, కొంత మంది దళారులు ముఠాలుగా ఏర్పడి రైతులకు తక్కువ డబ్బులకే విత్తనాలు ఇస్తామని ఆశ చూపి నకిలీ విత్తనాలు అంటగడుతున్నారని అన్నారు. సరైన ప్యాకింగ్ లేకుండా ఉన్న విత్తనాలను కొనుగోలు చేయొద్దని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, అధికారులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట : ప్రశ్నించే ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పట్టభద్రులను కోరారు. గురువారం నర్సంపేట పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాంనాయక్ పాల్గొని మాట్లాడారు. తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, రాష్ట్ర నాయకులు తక్కల్లపల్లి రవీందర్ రావు, ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బానోతు లక్ష్మణ్ నాయక్, గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం పోలసులు గంజాయిని పట్టుకున్నారు. 5వ ఇంక్లైన్ ఆర్చి వద్ద సీఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై సుధాకర్, పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా కమలాపురం మండలం శనిగరం గ్రామానికి చెందిన నిగ్గుల రాజు ద్విచక్ర వాహనంపై వస్తూ పోలీసులను చూసి పారిపోందుకు యత్నించగా పట్టుకున్నారు.. అనంతరం విచారించగా అతడి నుంచి కేజీ 100 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నడికుడ గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు అలియాస్ రాజు వద్ద గంజాయి కొనుగోలు చేసినట్టు చెప్పగా ఇద్దరిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

కాంగ్రెస్ పాలనలో కన్నీళ్లే..

- వడ్లు కొనలేని చేతకాని ప్రభుత్వం
- పత్తాలేని జాబ్ క్యాలెండర్
- ఉద్యోగులకు డీఏలు ఇవ్వలే..
- మార్పు రావాలన్న కాంగ్రెస్ అసలు రూపం బయటపడింది
- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఫైర్

సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్ రావు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కన్నీళ్లే మిగులుతున్నాయని, పట్టభద్రుల ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టభద్రులు ఉప ఎన్నిక సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలకు రూ.2500, రైతు భరోసా రూ.7,500, వడ్లకు రూ.500 బోనస్, కౌలు రైతులకు రూ.15 వేలు, పేదలకు 250 గజాల ఇంటి స్థలం, డబుల్ బెడ్ రూం, నిరుద్యోగ భృతి రూ.2500, ఆడపిల్లలకు స్కూటీలు, ఆసరా పింఛన్ రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంపు వంటి హామీలను ఇచ్చి ఇందులో ఏ ఒక్కటి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని హరీష్ రావు దుయ్యబట్టారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఇప్పటి వరకు జాబ్ క్యాలెండర్‌కే పత్తా లేకుండా పోయిందని విమర్శించారు. మార్పు మేధావులు, విద్యావంతులతోనే ప్రారంభం కావాలని, మార్పు రావాలన్న కాంగ్రెస్ పార్టీ నీతి ఏంటో బయటపడిందని దుయ్యబట్టారు. పట్టభద్రులు బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

తడిసిన ధాన్యం పరిశీలన..

భూపాలపల్లి మండలం అటవీ గ్రామమైన కమలాపూర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని మాజీ మంత్రి హరీష్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటేశ్వర్లుకు ఫోన్ చేసి.. కమలాపూర్ గ్రామంలో వడ్లు ఉన్నాయని ఇప్పటికే రెండు, మూడు సార్లు తడిసిపోయాయని.. ముఖ్యమంత్రి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మూడు రోజుల్లో డబ్బులు ఇస్తామని ప్రకటనలు ఇస్తున్నారని.. క్షేత్రస్థాయిలో 20 రోజులుగా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని పేర్కొంటూ.. వెంటనే మిల్లర్లతో మాట్లాడి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. హరీష్ రావు వెంట మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి ఉన్నారు.

ఉపాధి హామీ పనుల్లో బిల్డప్ రాయుళ్లు..

పార పట్టేది లేదు..మట్టి ఎత్తేది లేదు...

హాజరు పడాల్సిందే.. డబ్బులు రావాల్సిందే..

అక్షర దర్బార్,రేగొండ : నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధి హామీ పథకంలో బిల్డప్ రాయుళ్లు ఎక్కువయ్యారు. చేతికి మట్టి అంటకుండా సూటు బూటు వేసుకొని ఉపాధి హామీ పనుల్లో దర్శనమిస్తున్నారు. జేబులో రెండు చేతులు పెట్టుకొని హుందాగా పని ప్రదేశాల్లో తిరుగుతూ పని చేయకుండానే హాజరు వేసుకొని వెళ్తున్నారు. రేగొండ మండలంలోని పలు గ్రామాల్లో ఇదే తంతు నడుస్తోంది. దీంతో పని చేసిన ఉపాధి కూలీలకు సమానంగా పని చేయని బిల్డప్ రాయుళ్లకు వేతనం రావడంతో అసలైన కూలీలకు అన్యాయం జరుగుతోంది. ప్రతి గ్రామంలో ఉపాధి కూలీలతో పనులు చేయించడానికి క్షేత్రస్థాయిలో సహాయకుడు ఉంటాడు. అతడు మాత్రమే ఆ గ్రామంలో జరిగే ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి లోపాలు లేకుండా కూలీల హాజరు, పని ప్రదేశాలు తదితర వాటిని చూసుకుంటాడు. కానీ కొన్ని గ్రామాల్లో బిల్డప్ రాయుళ్లు క్షేత్ర స్థాయి సహాయకులకు సాయం చేస్తున్నట్లుగా ఉంటూనే పని చేయకుండానే వారితో పాటు వారి కుటుంబ సభ్యుల హాజరు వేసుకుని చేతి నిండా డబ్బులు దండుకుంటున్నారు. దీంతో పని చేసే కూలీలకు అన్యాయం జరుగుతోందని, సంబంధిత అధికారులు గుర్తించి ఇటువంటి తప్పులు జరగకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

విత్తన డీలర్లు నాణ్యత పాటించాలి

మండల వ్యవసాయ అధికారి దయాకర్

అక్షర దర్బార్ దుగ్గొండి: విత్తన డీలర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని దుగ్గొండి మండల వ్యవసాయ అధికారి చిలువేరు దయాకర్ తెలిపారు. గురువారం మండలంలోని గిర్నిబావి, దుగ్గొండి మండల కేంద్రాలలో విత్తన, ఎరువుల దుఖానాలను మండల వ్యవసాయ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వానాకాలం సీజన్ సమీపిస్తున్నందున లైసెన్సు కలిగిన విత్తన డీలర్లు నాణ్యత ప్రమాణాలు పాటించి రైతులకు అన్నివేళలా అందుబాటులో విత్తనాలు, ఎరువులను ఉంచాలని అన్నారు. డిమాండ్ ఉన్న ఎరువులు, విత్తనాలు షాపులో ఉన్నప్పటికీ కృత్తిమ కొరత సృష్టించిన ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయించినా, నాసిరకం విత్తనాలు అమ్మినా, విడిగా విత్తనాలను రైతులకు అమ్మకాలు చేసినా, రైతులకు రసీదు ఇవ్వకున్నా కఠిన చర్యలు తీసుకొని వారిపై పీడీ యాక్ట్, విత్తన చట్టం, నిత్యావసర సరుకుల చట్టం, క్రిమినల్ కేసులు నమోదు చేసి వారి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. దుకాణాల్లో ధరల పట్టిక, స్టాక్ వివరాలు, స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్ లు అందుబాటులో ఉండాలని సూచించారు.

కలెక్టర్ పేరుతో ఫేక్ మెసేజ్‌లు

పోలీసులకు ఫిర్యాదు చేసిన ప్రావీణ్య

ఫేక్ మెసేజ్ లపై అప్రమత్తంగా ఉండాలి

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతా సృష్టించారు. ఈ ఖాతాను ఉపయోగించుకుని పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు యత్నిస్తున్నారు. కలెక్టర్ ప్రావీణ్య మీటింగులో ఉన్నానని, అర్జెంట్ డబ్బులు కావాలంటూ +94776414080 శ్రీలంక నంబర్ నుంచి ఆ సందేశం పంపిన సైబర్ నేరగాడు డబ్బులు ఫోన్‌పే చేసి, స్క్రీన్‌షాట్ షేర్ చేయాలని కోరాడు. నేరస్తుడు ఇలా పలువురికి మేసేజ్‌లు పంపించారు. దీన్ని గమనించిన కలెక్టర్ ప్రావీణ్య తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అసలు ఫేస్‌బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరూ డబ్బులు అడిగినా ఇవ్వొద్దని సూచించారు. పై నంబర్ మోసపూరితమైనది దయచేసి జవాబు ఇవ్వకండి, త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ ప్రావీణ్య ప్రతి ఒక్కరినీ కోరారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ కేటుగాళ్ల ఆటకట్టించేందుకు సిద్ధమయ్యారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ దే గెలుపు

మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

అక్షర దర్బార్, కేసముద్రం : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ దే గెలుపు అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. తెలంగాణ సమాజం, మేధావులు ఆలోచించి ఓటు వేయాలని, చట్టసభల్లో నిజాయితీతో కూడిన తెలంగాణ గళం వినిపించాలంటే.. విద్యాధికుడైన ఏనుగుల రాకేశ్ రెడ్డికే మొదటి ప్రాధాన్యత ఓటువేయాలని ఆమె పిలుపునిచ్చారు. గురువారం ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా కేసముద్రం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తో కలిసి ముఖ్య నాయకులు, బూత్ కమిటీలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని గమనించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ బోగస్ హామీలను, మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో జెడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి, నీలం దుర్గేష్, సట్ల వెంకన్న, కమటం శ్రీను, యాకుబ్ రెడ్డి, హరి నాయక్, చిర్ర ఏకాంతం గౌడ్, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ మాలధారులకు అన్నదానం

- పూజల్లో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ మాల ధరించిన స్వాములకు గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో భిక్ష కార్యక్రమము నిర్వహించారు ఈ సందర్భంగా గురుస్వామి ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే స్వాములకు అన్నదానం నిర్వహించారు.

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు..

- పట్టించుకోని పంచాయతీ, రెవెన్యూ శాఖ
- తాయిలాలకే పరితమవుతున్న అధికారులు
- అనుమతులు లేకున్నా అక్రమ నిర్మాణాలు
- స్పందించకపోతే అసైన్డ్ భూములు అన్యాక్రాంతమే..

అక్షర దర్బార్, కేసముద్రం : అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలకు కేసముద్రం మండల కేంద్రం అడ్డాగా మారింది. రెవెన్యూ, గ్రామపంచాయతీ అధికారుల కనుసన్నల్లోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. రెవెన్యూ అధికారుల అండదండలతో కొందరు వ్యక్తులు ప్రభుత్వ అసైన్డ్ భూములను తక్కువ ధరలకు కొనుగోలు చేసి ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ అక్రమార్కులు అట్టి స్థలంలో యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకున్నా వందల సంఖ్యలో ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. పేదలకు పంచిపెట్టిన అసైన్డ్ భూముల్లో అక్రమార్కులు చొరపడి అసైన్డ్ భూమిని భక్షిస్తున్నారు. ఉండటానికి ఇల్లు లేక జీవనమే ఆగమ్యగోచరంగా మారిన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చిన కాసింత ఆస్తిలోనే దుస్మాన్ ఖాన్లు మోపయ్యారు. అన్నమో రామచంద్ర అంటూ ఏండ్ల తరబడి వేడుకుంటే ప్రభుత్వం పేదల పక్షాన దయ తలచి ఇచ్చిన భూములపై కన్నేసిన కాలకేయులు ఎలాంటి అనుమతులు లేకున్నా ఇంటి నిర్మాణాలను చేపడుతున్నారు. అక్రమార్కుల నుండి అధికారులు చేతివాటం ప్రదర్శిస్తూ అక్రమ నిర్మాణాలపై నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు.

కేసముద్రం మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 252, 256లలో ఉన్న అసైన్డ్ భూమి ఇప్పుడు కంటికి కానరాకుండా అవుతుంది. అసైన్డ్ భూమి అన్యాక్రాంతం అవుతుందని ఎన్ని పత్రికలలో పలు కథనాలు వచ్చినా రెవెన్యూ, గ్రామపంచాయతీ అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తుండడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసైన్డ్ భూముల కొనుగోలు అమ్మకాలు చట్ట విరుద్ధమని తెలిసినా గ్రామపంచాయతీ అధికారుల చేతులు తడుపుతూ రెవెన్యూ అధికారులతో కలిసి ఆ భూములను లీగల్ చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసైన్డ్ భూములను పరిరక్షించాల్సిన రెవెన్యూ అధికారులే అక్రమార్కులతో చేతులు కలిపి అసైన్డ్ భూమి అన్యాక్రాంతం అవ్వడానికి కారకులవుతున్నారు. అక్రమార్కులను ఇదేంటని నిలదీసే పరిస్థితి లేదు. ఆర్అండ్ బీ రోడ్డును ఆనుకుని అనేక అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అటు రెవెన్యూ ఇటు గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక మతలబ్ ఏంటన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు అసైన్డ్ భూములలో అక్రమ నిర్మాణాలు చేపట్టవచ్చా..? మరి అనుమతి లేని అక్రమ నిర్మాణాలపై అధికారులు ఎందుకు జులూం విదిల్చడం లేదో అర్థం కాని ప్రశ్న.. నిర్దాక్షిణ్యంగా అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేయాల్సిన రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారులు అసైన్డ్ భూములలో నిర్మాణాలు చేపట్టవద్దని పలుమార్లు నోటీసులు అందించినా రెవెన్యూ అధికారులతో చేతులు కలిపిన అక్రమార్కులు లెక్కచేయకుండా బరితెగిస్తూ నిర్మాణాలు చేపడుతున్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని అసైన్డ్ భూములను కాపాడే వారేరి. ఇప్పటికైనా మానుకోట జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాలన్నింటిని నేలమట్టం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. మరి జిల్లా కలెక్టర్ స్పందిస్తారో లేదో వేచి చూడాల్సిందే..

ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సనత్ పటేల్

అక్షర దర్బార్, పరకాల : పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోరుతూ క్లస్టర్ ఇన్చార్జీల ఆధ్వర్యంలో గురువారం వెల్లంపల్లి గ్రామంలో పట్టభద్రుల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మాజీ గ్రామ సర్పంచ్ వేలగందుల కృష్ణ, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు సనత్ పటేల్ పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న సనత్ పటేల్

అక్రమ కట్టడాలు కూల్చివేత

- క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించిన ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు
- 'అక్షర దర్బార్ కథనం ఎఫెక్ట్'

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధిః అక్రమ కట్టడాలపై అధికారులు ఉక్కుపాదం మోపారు. చెరువు స్థలంలో చేపట్టిన నిర్మాణాలను అధికారులు గురువారం కూల్చివేశారు. 'చెరువును మింగేస్తున్నారు' పేరుతో 'అక్షర దర్బార్'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే స్పందించి వెంటనే విచారణకు ఆదేశించారు. అక్రమ కట్టడాలను కూల్చివేయాలని ఆదేశించారు. దీంతో ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమ కట్టడాలని తేల్చి వాటిని సిబ్బందిచే కూల్చివేయించారు.

గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్ పరిధిలోని హసన్ పర్తి మండలం భీమారంలోని శ్యామల చెరువును కబ్జా చేయడానికి కొందరు ప్రయత్నించారు. కబ్జాదారులు గతంలో బీఆర్ఎస్ లో ఉండి ఇటీవల కాలంలో అధికార పార్టీలో చేరారు. భూ దందాల కోసమే అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలో వాలిపోతున్నారు. అంతే కాకుండా గతంలో చేసిన కబ్జా భూములను కాపాడుకోవచ్చని ఆ నేతల ముందస్తు ఆలోచన. 63ఎకరాల చెరువు ఇప్పటికే 33 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తుల చేతిలోకి మారింది. మిగిలిన 30ఎకరాలను కూడా ఎలాగైన మింగేయాలని చూశారు. ఇప్పటికే కబ్జా చేసిన స్థలాన్ని కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. శ్యామల చెరువును కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు. చెరువు స్థలం చుట్టూ కంచె వేసి భూమిని రక్షించాలని వేడుకుంటున్నారు.

అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న అధికారులు

తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి

ప్రచారం చేస్తున్న అంబటి మహేందర్ రెడ్డి

అక్షర దర్బార్, కేసముద్రం : ప్రజా సమస్యలపై స్పందించి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి కోరారు. గురువారం కేసముద్రం మండల కేంద్రంలోని ఎస్వీవీ జూనియర్ కళాశాల అధ్యాపకుల బృందంతో సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి, టీజేఏసీ మండల అధ్యక్షుడు బాణాల నాగరాజు పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కర్ణాకర్ రావు, రమేష్ మోహన్, చాంద్ పాషా, రామదాస్ సుధాకర్, వెంకట్ రెడ్డి, నజీర్, ఇమామ్, రవి, మధు, రవి, కుమారస్వామి, రవీందర్, సుమన్, రాజేష్, జీవిత, శ్రావణి, మౌనిక, లావణ్య, గౌసియా, ఆసియా, రజిత, ప్రసన్న, గౌతమి, సరిత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

'ప్రైవేటు' వసూళ్లపై విచారణ

- నివేదిక రూపొందించిన నిఘా విభాగం
- నేడో రేపో ఎస్పీకి అందజేసేందుకు రెడీ
- శాఖా పరమైన చర్యలకు అవకాశం
- వెలుగులోకి వచ్చిన పలు అక్రమ దందాలు
- 'అక్షర దర్బార్' ఎఫెక్ట్

అక్షర దర్బార్, నిఘా విభాగం:

మహబూబాబాద్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ప్రైవేటు డ్రైవర్లు పనిచేస్తుండటం, తమ స్వప్రయోజనాల కోసం వీరిని కొందరు అధికారులు ప్రోత్సహిస్తుండటంపై పోలీసు శాఖలోని నిఘా విభాగం అధికారులు కొద్ది రోజుల నుంచి సమగ్ర విచారణ జరిపినట్లు తెలిసింది. ఏ పోలీసు స్టేషన్ లో ప్రైవేటు డ్రైవర్ ఉన్నాడు, సదరు డ్రైవర్ ఎప్పటినుంచి పోలీసు స్టేషన్ వాహనం నడుపుతున్నాడు, డ్రైవింగ్ తో పాటు ఇంకేమి పని చేస్తున్నాడనే వివరాలను సేకరించినట్లు సమాచారం. మొత్తానికి ఈ 'ప్రైవేట్' దందాపై పూర్తి సమాచారాన్ని సేకరించిన నిఘా విభాగం అధికారులు నివేదికను రూపొందించినట్లు తెలిసింది. నేడో రేపో ఈ నివేదికను జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ కు అందజేయడానికి సిద్ధమైనట్లు సమాచారం. తనకు నివేదిక అందగానే జిల్లా పోలీస్ బాస్ శాఖ పరమైన చర్యలకు ఉపక్రమించే అవకాశం ఉంది. అయితే జిల్లా ఎస్పీ ప్రైవేటు వసుళ్ల వ్యవహారంపై ఏం చర్యలు తీసుకుంటారు? అనేది ప్రస్తుతం జిల్లాలో చర్చనీయాంశమైంది. మహబూబాబాద్ జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో ప్రైవేటు డ్రైవర్లు విధులు నిర్వహిస్తుండటం వీరి ద్వారా కొందరు పోలీస్ అధికారులు ముడుపుల వసూళ్ల బాగోతం సాగిస్తున్న వైనంపై ఈ నెల 15న ప్రైవేటు పశువులు శీర్షికన అక్షర దర్బారు లో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ప్రైవేట్ వసూళ్ల వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించారు. వివిధ ఠాణాల్లో జరుగుతున్న ఈ దందాపై సమగ్ర నివేదికను అందజేయాలని తమ శాఖలోని నిఘా విభాగం అధికారులను ఆయన ఆదేశించారు.

సిద్ధమైన నివేదిక

జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఆదేశాల మేరకు పోలీసు శాఖలోని నిఘా విభాగం అధికారులు మహబూబాబాద్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ప్రైవేటు డ్రైవర్లు పనిచేస్తుండటం, వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై కొద్దిరోజుల నుంచి లోతైన సమాచారం సేకరించారు. జిల్లాలోని ఏ పోలీస్ స్టేషన్ లో ప్రైవేటు డ్రైవర్ ఉన్నాడు, అతను ఎప్పటి నుంచి పనిచేస్తున్నాడు, అతనికి డ్రైవింగ్ లైసెన్స్ ఉందా, సదరు డ్రైవర్ కు సంబంధిత పోలీసు స్టేషన్ ప్రభుత్వ రెగ్యులర్ డ్రైవర్ తన వేతనం నుంచి నెలనెలా ఎంత చెల్లిస్తున్నాడు వంటి వివరాలను నిఘా విభాగం అధికారులు సేకరించినట్లు తెలిసింది. అంతేకాదు ఆయా పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న ప్రైవేటు డ్రైవర్ పోలీస్ అధికారుల వాహనాలను నడపడంతోపాటు ఇతర పనులేమి చేస్తున్నారనేది కూడా తెలుసుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో కొన్ని పోలీసు స్టేషన్లలోని ప్రైవేటు డ్రైవర్లు కొందరు పోలీస్ అధికారులకు వివిధ వర్గాల నుంచి ముడుపులను వసూలు చేసి ఇస్తున్నారనేది నిఘా విభాగం దృష్టికి వచ్చినట్లు తెలిసింది. కొన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో పీడీఎస్ రైస్, గుడుంబా బెల్లం వ్యాపారులు, ఇసుకాసురుల నుంచి ఈ ప్రైవేటు డ్రైవర్లే ముడుపులు వసూలు చేసి పంచుతున్నారనేది నిఘా విభాగం అధికారుల చెవిన పడినట్లు సమాచారం. ప్రైవేటు డ్రైవర్ల ద్వారా కొందరు అధికారులు సాగిస్తున్న వివిధ దందాలు ఈ సందర్భంగా నిఘా విభాగం అధికారుల సమాచార సేకరణలో వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది. పూర్తి వివరాలతో తయారుచేసిన నివేదికను నిఘా విభాగం అధికారులు నేడో రేపో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ కు అందజేయడానికి సిద్ధమైనట్లు సమాచారం. ఈ నివేదిక అందిన తర్వాత జిల్లా పోలీస్ బాస్ ఎలాంటి చర్యలు తీసుకుంటారు అనే చర్చ సాగుతుంది. అయితే ఈ నివేదికలో ఏం ఉందనేది కూడా ప్రస్తుతం మానుకోట జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది.

ఎక్విప్ మెంట్లకు చెదలు పడుతున్నాయి

- ప్రకృతి వైపరీత్యం కారణంగానే కరెంట్ నిలిచింది
- ఎంజీఎంలో రెండు గంటలు పర్యటించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

అక్షర దర్బార్, ఎంజీఎం ఆసుపత్రిః ఎంజీఎం ఆసుపత్రికి వచ్చిన ఎక్విప్ మెంట్లకు చెదలు పడుతున్నాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యం కారణంగానే రెండు రోజుల క్రితం కరెంట్ సరఫరా నిలిచిపోయిందని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఎమ్మెల్యే రెండు గంటల పాటు పర్యటించారు. అన్ని విభాగాలను తనిఖీ చేశారు. ఎమ్మెల్యే ముందే మెడికల్ రిప్రజెంటేటివ్ డాక్టర్ తో మాట్లడం పట్ల ఆయన అధికారులను ప్రశ్నించారు. రక్తనిధిలో ఉపయోగించే రూ.50లక్షల విలువ చేసే పరికరాన్ని ఎందుకు వినియోగించడంలేదని ఎంజీఎం ఇన్ ఛార్జి సూపరింటెండెంట్ డా.రాంకుమార్ రెడ్డి, ఆర్ఎంవోలను నాయిని ప్రశ్నించారు. ఓపీ, పిల్లల వార్డు, మందుల తదితర విభాగాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతిలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంజీఎం సంఘటనపై వెంటనే స్పందించి తనకు ఫోన్ చేశారన్నారు. కరెంట్ నిలిచిన సమయంలో సమస్య తలెత్తలేదని, అయినా విచారణకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. కరెంట్ పోయిన విషయం మాట్లాడుతున్నారు కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో చేసిన అభివృద్ధిని మాట్లాడటం లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎంజీఎంలో రిటైర్ మెంట్ తప్ప రిక్రూట్ మెంట్ లేదని విమర్శించారు. గత పాలకుల సమయంలో రోగులను ఎలుకలు కొరుక్కుతిన్న నాటి మంత్రులు స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువరాజు మాటలు ప్రజలు నమ్మరని ఎద్దేవ చేశారు. సెంట్రల్ జైలు కూల్చివేసి రూ.700 కోట్లు గులాబి నేతలు ఎత్తుకుపోయారని ఆరోపించారు. ఎంజీఎం ఆసుపత్రి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతామని హామి ఇచ్చారు. వైద్య సేవలందించే విషయంలో ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని హెచ్చరించారు. ఇక పై ప్రతి వారం ఎంజీఎంపై సమీక్ష చేపడుతామని స్పష్టం చేశారు. ప్రైవేటే హాస్పిటల్లకు లాభం చేకూర్చే విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసిందని ఆరోపించారు. ఎంజీఎం హాస్పిటల్ ను పట్టించుకోకుండా కమిషన్ల కోసం వరంగల్ నగరంలో ప్రఖ్యాతి గాంచిన సెంట్రల్ జైలు ను కూలగొట్టి వాటి పత్రాలను మహారాష్ట్రలో తాకట్టు పెట్టి వేల కోట్ల రూపయలు దండుకున్నారని బీఆర్ఎస్ నేతలపై ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే నాయిని వెంట కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, నేతలు దేవరకొండ సురేందర్, బోడ డిన్న, రాములు, మామిండ్ల రాజు, చీకట్ శారదా అనంద్, విక్రం, పుప్పాల ప్రభాకర్, వీరగంటి రవీందర్, సీనియర్ నాయకులు లక్ష్మణ్, మొహమ్మద్ సమద్, గన్నారపు సంగీత కుమార్, గోల్కొండ సాంబయ్య, డాక్టర్ శ్రవణ్ తదితరులు ఉన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ అంబర్ కిషోర్ ఝా

స్ట్రాంగ్ రూముల భద్రతను పరిశీలించిన సీపీ

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధిః స్ట్రాంగ్ రూముల భద్రతను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం పరిశీలించారు. ఇటీవల పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎనుమాముల మార్కెట్లో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములకు ఏర్పాటు చేసిన మూడు అంచెల భద్రతను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు నిర్వహిస్తున్న విధులపై అంబర్ కిషోర్ ఝా క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు స్ట్రాంగ్ రూములకు మరింత భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ సంబంధిత కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సీపీ వెంట ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్, ఇన్ స్పెక్టర్ పులి రమేష్ ఉన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించాలి

ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

అక్షర దర్బార్, ములుగుః రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకంలో కోతలు విధిస్తే కఠిన చర్యలు తప్పవని, కొనుగోలు కేంద్రాలలో, ధాన్యం మిల్లులలో యజమానులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే 9347416178 హెల్ప్ లైన్ నెంబర్ కు సమాచారం అందించాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి. హెచ్ మహేందర్ జీ తో కలిసి వెంకటాపూర్ గ్రామంలోని పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను సూచించారు. రైతులు పండించిన 100% ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. రికార్డు నిర్వహణ సరిగా నిర్వహించాలని అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, డీసీవో సర్దార్ సింగ్, మండల ప్రత్యేక అధికారి శ్రీపతి ఉన్నారు.